RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 253 పేజీలు - 08 మంగళవారం 05 ఆగస్టు 2025

## కౌశిక్ రెడ్డిపై కేసుల్లో స్టే

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్4:** తనపై పలు పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులను కొట్టివేయాలని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని పలు పోలీసుస్టేషన్‌లలో కౌశిక్ రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన ఫిర్యాదుతో.. ఒకే ఘటనపై వేర్వేరు పోలీసు స్టేషన్‌లలో కేసులు పెట్టారని కౌశిక్ రెడ్డి న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. కేసులపై స్టే విధించి, అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలని మధ్యంతర పిటిషన్ వేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. అన్ని పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.








## లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా

# హైదరాబాద్

- హైదరాబాద్ నుంచే ఏ
- 40 శాతం ఫార్మా ఉత్పత్తులు
- 047 నాటికి 3 ట్రిలియన్ల
- ఎకానమీగా తెలంగాణ
- లిల్లీ ఫార్మా కంపెనీ
- ప్రారంభోత్సవంలో
- సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్4:** లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిను మిగతా2లో...



## ఉత్కంఠ భరిత పోరులో

# భారత్ విజయం

### - సిరాజ్ ఆఖరి వేళ మెరుపులు


**తొలి అక్షరం/చెన్నై, ఆగస్టు 04:** ఇంగ్లాండ్ పర్యటనను టీమిండియా అద్భుతంగా ముగించింది. ఊహించని ట్విస్ట్‌లతో నిండి, చివరి శ్వాస వరకు ఉత్కంఠగా సాగిన ఐదో టెస్టులో భారత్ 6 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని ఖాతాలో వేసుకుంది.ఓవర్‌నైట్ స్కోర్ 339/6తో ఐదో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్.. టీమిండియా బౌలర్ల ధాటికి చివరికి 367 పరుగులకే ఆలౌట్ అయింది. ప్రధానంగా మహ్మద్ సిరాజ్ (5 వికెట్లు - 104 పరుగులు) విజృంభణతో భారత విజయం సులభమైంది. ఆఖరి రోజు ఆట ప్రారంభించిన మిగతా2లో...

## కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్


# కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు

☛కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి ☛పార్టీ శ్రేణులకు కెసిఆర్ పిలుపు

**తొలి అక్షరం/గజ్వేల్,ఆగస్ట్4:** కొంత మంది బీఆర్‌ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడవద్దని వారికి బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరా దన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుప్రృచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్‌ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో



మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న మిగతా2లో...



## జార్ఖండ్ మాజీ సీఎం శిబు సోరెన్ కన్నుమూత

**తొలి అక్షరం/జార్ఖండ్, ఆగస్టు 04:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తండ్రి శిబు సోరెన్ కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 81 ఏండ్లు. శిబు సోరెన్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది జూన్‌లో అనారోగ్యంతో ఢిల్లీలోని గంగారాం ఆసుపత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ ఇవాళ ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని శిబు సోరెన్ కుమారుడు హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు.

## తెలంగాణకు మూడు రోజుల పాటు వర్ష సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్4:** అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో మూడు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఏడవ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యే మిగతా2లో...



2లో

## కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు



2లో

## బిఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

## కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో

# రూ.84వేల కోట్ల అప్ప

- తుమ్మిడిహట్టి నుంచిమేడిగడ్డకు మార్పు
- రాజకీయాలకు తావు లేకుండా విచారణ
- జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కేమార్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్4:** కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్యాబినెట్ భేటీ– అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. మిగతా2లో...



## జమ్ము కశ్మీరుకు రాష్ట్ర హెూదా

# పునరుద్ధరణ?

### - రాష్ట్రపతితో మోదీ-షా భేటీపై ఊహాగానాలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 04:** ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంట వెంటనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ కావడంతో జమ్ము కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించే విషయమై వీరు సమావేశం అయి ఉంటారంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు వెల్లువెత్తాయి. జమ్ము కశ్మీరుకు చెందిన బీజేపీ అధ్యక్షుడితోపాటు మరి కొందరు నాయకులతో అమిత్ షా విడిగా సమావేశం కావడంతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. ఆరేళ్ల క్రితం ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసి జమ్ము కశ్మీరును కేంద్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడగొట్టింది.ప్రధాని మోదీ మంగళవారం ఎన్‌డీఏ మిగతా2లో...

## 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి

### బిజెపి తీరుపై మండిపడ్డ మహేశ్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి,ఆగస్ట్4:** రిజర్వేషన్లపై యాభై శాతం క్యాప్ ను ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ రిజర్వేషన్ల మిగతా2లో...

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల

# సాధనే లక్ష్యం

- ఇందిరాపార్క్ వద్ద
- ఎమ్మెల్సీ కవిత దీక్ష
- కోర్టు అనుమతి
- నిరాకరణతో విరమణ



2లో

## ఉత్కంఠ భరిత పోరులో భారత్ విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఇంగ్లాండ్ జెమీ ఓవర్టన్ బౌండరీలతో రాణించాడు. అయితే సిరాజ్ వరుసగా జెమీ స్మిత్(2), ఓవర్టన్(9)లను ఔట్ చేసి భారత్‌కు ఊపునిచ్చాడు. తర్వాత ప్రసిధ్ కృష్ణ వేసిన స్టన్నింగ్ యార్కర్‌తో జోష్ టంగ్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు.మ్యాచ్ ఉత్కంఠత అత్యంత స్థాయికి చేరగా,గాయంతో ఉన్న క్రిస్ వోక్స్ చివరి ప్రయత్నంగా బ్యాటింగ్‌కు దిగాడు. అట్కిన్సన్‌తో కలిసి స్కోరు ముందుకు తీసుకెళ్లాడు. అయితే అట్కిన్సన్ భారీ షాట్ కొట్టగా ఆకాష్ దీప్ క్యాచ్ మిస్ చేయడం సిక్సర్‌గా మారింది. మళ్లీ అట్కిన్సన్ స్ట్రైక్‌లోకి రాగా, ప్రసిధ్ బౌలింగ్‌లో మరికొన్ని పరుగులు వచ్చా యి. సిరాజ్ మళ్లీ దూకుడు చూపించి అట్కిన్సన్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో మ్యాచ్‌కు ముగింపు పలికింది. ఈ గెలుపుతో ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమమయ్యింది. ఈ సిరీస్ మొత్తంగా టెస్ట్ చరిత్రలోనే అత్యంత రసవత్తరమైన సిరీస్‌గా నిలిచింది.ఇది నిజమైన టెస్ట్ క్రికెట్‌కు నిదర్శనం.

## తెలంగాణకు మూడు రోజుల పాటు వర్ష సూచన

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉందని, ఉదయం పూట ఎండ, మేఘాలతో వాతావరణం ఉంటుందని పేర్కొంది. పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు ఉండొచ్చనిహెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం సూచించింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

### 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

### తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్4:** కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

## బిఆర్‌ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,ఆగస్ట్4:** భారత్ రాష్ట్ర సమితి పార్టీకి పెద్ద షాక్‌గా మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డా. గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. సోమవారం తన పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు- ప్రకటించారు. ఈ నిర్ణయం సులభం కాదని, ముఖ్యంగా ఐక్యత అవసరమైన ఈ సమయంలో బాధతో తీసుకున్న నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. మన నాయకత్వంలో నేర్చుకున్నాను, ఎదిగాను, సేవ చేసాను. పార్టీ ద్వారా లభించిన గుర్తింపు, గౌరవాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని గువ్వల తెలిపారు. అలాగే, నా మిషన్ మాత్రం కొనసాగుతుంది - చివరి వరుసలో ఉన్న వ్యక్తిని నిలబెట్టడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. గువ్వల బలరాజు తన రాజీనామా వెనుక ఎటు-వంటి నిందలు లేవని, కేవలం గౌరవం , కృతజ్ఞతతోనే పార్టీకి వీడ్కోలు చెబుతున్నానని చెప్పారు. 'ఇది బాధతో కూడిన రాజీనామా - కానీ పార్టీ పట్ల నా గౌరవం మారదఅని తుది వాక్యంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు.

## 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి

(మొదటి పేజీ తరువాయి)

అంశంపై మాట్లాడిన ఆయన.. బీజీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని.. కానీ కేంద్రం ప్రభుత్వం అడ్డుపడుతోందని అన్నారు. బీసీల పట్ల బీజేపీ పార్టీ కి ప్రేమ లేదన్నారు మహేష్ కుమార్ గౌడ్. మొదటి నుంచి బీసీ రిజర్వేషన్ల పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాహాటంగానే వ్యతిరేకిస్తూన్నారని అన్నారు. ఎస్ సి, ఎస్ టి, బీసీ మైనార్టీల పట్ల ఎందుకు మీకు వివక్ష..? అని కిషన్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు- చెప్పారు. ముస్లింలను సాకుగా చూపించి బీసీ బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ ప్రభుత్వం ఉందని.. ఇక్కడ మెలిక పెడుతున్నవళ్లు అక్కడ ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఆరవతేదీన జంతర్ మంతర్ వద్ద ముఖ్యమంత్రితో సహా అందరూ ధర్నా చేస్తున్నట్లు- తెలిపారు. ఢిల్లీలో చేపట్టనున్న ధర్నా గురించి మాట్లాడిన పీసీసీ చీఫ్.. బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధన-కై- పన్నెండు వందల మంది నాయకులు -ట్రైన్ ద్వారా ఢిల్లీ వెళుతున్నట్లు- తెలిపారు. వాకిటి శ్రీవారి , పొన్నం ప్రభాకర్, ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి చర్లపల్లి నుంచి నాయకుల తో ఆలేరు వరకు -ట్రైన్ లోజర్నీ చేసినట్లు- చెప్పారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారిందన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

### ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష

### కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్4:** సమాజంలో సగభాగం బిసిలు ఉన్నారని, వాళ్లకు రాజకీయంగా సగ భాగం దక్కాలని ఎంఎల్‌సి కవిత తెలిపారు. తెలంగాణ జాగృతి ఇవాళ చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన కోసం ఎంఎల్‌సి కవిత ధర్నా చౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళులర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్ చెప్పినట్టుగా బిసిలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలని, ఆర్థిక అవకాశాలు రావాలన్నారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కావాలని కోరారు. కానీ తెలంగాణ ప్రభుత్వం బిజెపిపై నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని కవిత దుయ్యబట్టారు. ముస్లింలకు పది శాతం రిజర్వేషన్లు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలని కవిత డిమాండ్ చేశారు.

## లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

## కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్..
## కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు- చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. ఈ కమిటీ- ఆదివారం సమావేశమై.. చర్చించింది. ఈ కమిటీ- అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ-లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

## కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు

(మొదటి పేజీ తరువాయి)

రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు. భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ- 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. బ్యారేజ్ కుంగుబాటు-పై ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ఎ÷-లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది. మేడిగడ్డతోపాటు- అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులోనూ ఇదే సమస్య ఉందని కమిటీ- వెల్లడించింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ- పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు. 70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు- కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ- మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది. నిపుణుల కమిటీ- నివేదికను పక్కనపెట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీ-లో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను రివైజ్ చేశారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు. ఇంతపెద్ద ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం అవసరం.. తప్పనిసరి కూడా. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోలు 230, 231, నిర్మాణ అనుమతులు చట్ట వ్యతిరేకం. కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడని కమిటీ- పేర్కొంది'అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

## కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

- అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం
- లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం
- అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్4:** కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలి పోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రా యాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు. ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామ ని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వే షంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపో ర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం అభిప్రాయపడ్డారు.

## జమ్ము కశ్మీరుకు రాష్ట్ర హోదా పునరుద్ధరణ?

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలతో కీలక సమావేశం నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దు వార్షికోత్సవం జరగడానికి ముందు జరుగుతున్న ఈ వరుస సమావేశాల కారణంగా ఊహాగానాలకు ఆస్కారం ఏర్పడింది. ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్ముతో సమావేశమ య్యారు. ఈ భేటీ వివరాలు వెల్లడి కాకపోవడం గమనార్హం. రాష్ట్రపతితో మోదీ భేటీ ముగిసిన కొన్ని గంటల్లోనే హోం మంత్రి అమిత్ షా కూడా రాష్ట్రపతితో భేటీ అయ్యారు.

# శ్రావణమాసంలో శివాలయంలో అభిషేకాలు


- శివాలయంలో భక్తులు సద్దడి
- శ్రావణ మాసంలో ఈ దేవాలయాల్లో పూజలు చేస్తే అనుకొన్న కోర్కెలు నెరవేరుతాయి
- ఆలయ అర్చకులు దేవేందర్ శర్మ



**తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 04:** మండల కేంద్రంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి శివాలయంలో సోమవారం శ్రావణమాసం సందర్భంగా శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు కుంకుమ అర్చనలు ఘనంగా నిర్వహించినట్లు శివాలయం ప్రధాన అర్చకులు దేవేందర్ శర్మ తెలిపారు అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూశివాలయంలో అభిషేకాలు అనేవి శివునికి చేసే ప్రత్యేక పూజా విధానాలు. ఇందులో భాగంగా శివలింగానికి వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేకం చేస్తారు. ఇలా చేయడం ద్వారా కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ముఖ్యంగా, జలాభిషేకం, రుద్రాభిషేకం వంటివి శివునికి ఇష్టమైన అభిషేకాలు. **అభిషేకాల ప్రాముఖ్యత:** శివుడు అభిషేక ప్రియుడు అని పురాణాలు చెబుతున్నాయి,శివలింగానికి జలాభిషేకం చేయడం వల్ల శివుని అనుగ్రహం లభిస్తుందని నమ్ముతారు.అభిషేకంలో ఉపయోగించే ప్రతి ద్రవానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది, ఉదాహరణకు నీరు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, మొదలైనవి.రుద్రాభిషేకం అనేది రుద్ర మంత్రాలను పఠిస్తూ శివలింగానికి చేసే అభిషేకం. **అభిషేకానికి ఉపయోగించే ద్రవ్యాలు:** **జలం:** సాధారణంగా నీటితో అభిషేకం చేస్తారు, ఇది శివునికి ప్రీతికరమైనది. **పాలు:** శుద్ధి మరియు శాంతికి చిహ్నం.**పెరుగు:** ఐశ్వర్యం మరియు సంపదలను సూచిస్తుంది.**తేనె:** తీపి మరియు ఆనందాన్ని తెస్తుంది.**నెయ్యి:** ఆరోగ్యం మరియు శక్తిని ప్రసాదిస్తుంది.**పంచామృతాలు:** పాలు, పెరుగు, నెయ్యి, తేనె మరియు పంచదార కలిపి తయారు చేస్తారు, ఇది శివునికి ఎంతో ప్రీతికరమైనది.**గంధం:** చల్లదనం మరియు శాంతిని ఇస్తుంది. **పండ్లు:** వివిధ రకాల పండ్ల రసాలను కూడా ఉపయోగిస్తారు.**పువ్వులు:**వివిధ రకాల పువ్వులతో అభిషేకం చేస్తారు.**ఇతర ద్రవ్యాలు:**విభూది, కుంకుమ, తదితర ద్రవ్యాలను కూడా అభిషేకంలో ఉపయోగిస్తారు. **అభిషేకం చేసే విధానం:** శివలింగాన్ని శుభ్రంగా కడిగి, శుద్ధి చేయాలి.అభిషేకానికి ఉపయోగించే ద్రవ్యాలను సిద్ధం చేసుకోవాలి.రుద్ర సూక్త లేదా ఇతర శివ మంత్రాలను పఠిస్తూ, ఒక్కొక్క ద్రవ్యంతో అభిషేకం చేయాలి.ప్రతి అభిషేకంతో పాటు శివుని స్తోత్రాలు పఠించాలి. **అభిషేక ఫలితాలు:** అభిషేకం చేయడం వల్ల శివుని అనుగ్రహం లభిస్తుంది.ఇది కోరికలు నెరవేర్చడానికి, పాపాలను తొలగించడానికి, ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని ప్రసాదించడానికి మరియు మోక్షాన్ని పొందడానికి సహాయపడుతుంది.అభిషేకానికి ఉపయోగించే ప్రతి ద్రవానికి వేరు వేరు ఫలితాలుంటాయి.ముఖ్య గమనిక: అభిషేకం చేసేటప్పుడు, శివుని పట్ల భక్తి మరియు శ్రద్ధ కలిగి ఉండటం ముఖ్యం.

# జిల్లాలో అక్కడక్కడా భారీ వర్షం

- చాడ - పిట్టలగూడెం మధ్యలో తెగిన రోడ్డు
- ఎండిన వాగుల్లో వంకల్లో నీటి ప్రవాహం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 04:** యాదాద్రి భువనగిరి జిల్లాలో మోటాకొండూర్, ఆలేరు, భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట, ఆత్మకూరు మండలాల్లో కొన్ని చోట్ల మోస్తారు నుంచి భారీ వర్షం కొన్ని చోట్ల మోస్తారు నుంచి తెలికపాటి వర్షం కురిసినట్లుగా నమోదైంది. వర్షం వలన మోటాకొండూర్ మండలం చాడ-పిట్టలగూడెం మరియు ఆత్మకూరు(ఎం)మండలంలోని సింగారం - చాడ గ్రామాల మధ్య రోడ్డు గండిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.బిక్కేరు వాగులో వరద నీరు వలన ఆత్మకూరు(ఎం) మండలంలోని మోరిపిరాల,చిన్న గూడెం, మొదుగుంట, సింగారం గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. బిక్కేరు వాగులో తాటి మొద్దులు వరద ప్రవాహనికి కట్టుకుని పోతున్నాయి అని నీటి ప్రవాహం ఎక్కువగా పెరుగుతుందని రాకపోకలు నిలిచిపోయినట్లుగా ప్రజలు తెలియజేసారు.

# బిసి గర్జనకు ఆలేరు నుంచి బయలుదేరిన కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు

- ఆలేరు రైల్వేస్టేషన్లో జండా ఉపి కార్యక్రమాన్ని ప్రారంభించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని ఆలేరు రైల్వేస్టేషన్లో సోమవారం రోజున ఢిల్లీలో ఆగస్టు 5,6,7 తేదీలలో జరుగు బి.సి.ఘర్జన కార్యక్రమానికి బయలు దేరుతున్న కాంగ్రెసు పార్టీ కార్యకర్తలకు సంఘీభావం తెలుపుతూ.. జండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభిచిన టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ కి స్వాగతం పలుకుతున్న ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్,తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కరపత్రాల ద్వారా ఇంటింటికి ప్రచారం

- బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో...



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కేంద్రంలో సోమవారం రోజున భారతీయ జనతా రాష్ట్ర పార్టీ ఇచ్చినటువంటి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమంలో భాగంగాఆత్మకూరు(ఎం) బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ చేతుల మీదుగా కరపత్రాలు స్టిక్కర్లను ప్రారంభించినారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ రాష్ట్ర ప్రభుత్వం మాటలకే పరిమితం అయింది కానీ, చేతల్లో మాత్రం శూన్యమని వారు విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని,గ్రామాలు వికాసం చెందాలని అది బిజెపితోనే సాధ్యమని అందుకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల వివరాలను కరపత్ర రూపంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిని తడుతూ ప్రతి ఒక్కరికి తెలియజేస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యుడు బొబ్బల ఇంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాగటి మచ్చగిరి, కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, భూత్ అధ్యక్షులు లోడ్ వెంకటయ్య, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదలకు నోచుకొని ప్రజాపాలన ప్రభుత్వం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 04:** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్ రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలయాపనతో ప్రజాపాలన ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ కార్యదర్శి ఈర్ల రాహుల్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్లో పట్టణ సహాయ కార్యదర్శి కరెట్లపల్లి భవాని శంకర్ అధ్యక్షతన భువనగిరి పట్టణ కమిటీ సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా ఎలా కాలయాపన చేసిందో ఈ ప్రజా పాలన ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తుందనిన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు ఎనిమిది వేల కోట్ల 3 వందల స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ప్రతిపక్షంలో ఉండి అనేక వాగ్దానాలు చేసే అధికారంలోకి వచ్చినంక విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా కేవలం మాటలకు పరిమితం అవుతూ ముందుకెళుతుందని అన్నారు. తెలంగాణలో విద్యార్థులు స్కాలర్షిప్ల రాక తీవ్ర ఇక్కట్లు గురి అవుతూ చదువుకు పేద విద్యార్థులు దూరమవుతున్నారని అన్నారు. నెలలో అనేకసార్లు క్యాబినెట్ మీటింగ్లు పెట్టి విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోవడం అంటే దేనికి సంకేతం అని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణలో విద్యారంగం అనేక సమస్యలతో ఉన్నదని పరిష్కరించే నాధుడే లేరని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వం అంటే కేవలం మాటలు చెప్పే ప్రభుత్వం లాగానే మిగిలిపోయిందని వారు అన్నారు. పేద విద్యార్థుల బాధలను పట్టించుకోని తక్షణమే స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులందరినీ సమీకరించి పోరాటాలను ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు ఏడుమేకల మహేష్,పట్టణ కార్యదర్శి ఈర్ల రాహుల్, సుష్మ, దీప్తి పట్టణ నాయకులు వెన్నెల,ప్రేమజ, మౌనిక, పాల్గొన్నారు.

# ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి గుడిసెపై భారీ వేపచెట్టు కూలడంతో గుడిసె ధ్వంసం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం 10 వ వార్డ్ ఎస్సీ కాలనీలో గత రాత్రి కురిసిన వర్షానికి మాతమ్మ గుడి దగ్గర గల సుక్క శ్రీకాంత్ శ్రీలేఖ దంపతుల గుడిసెపై భారీ వేపచెట్టు కూలడంతో గుడిసె ధ్వంసం అయి పక్కనే ఉన్న కరెంట్ వైర్స్ తెగడంతో భయ భ్రాంతులకు గురై పిల్లలతో సహా ఆ రాత్రి వర్షంలో బయటకు పరుగులు తీసి పక్కింట్లో తల దాచుకున్నారు. గతంలో సెప్టెంబర్ 6, 2021 సంవత్సరంలో సుక్క శ్రీకాంత్ ఇల్లు అకాల వర్షంతో కూలిపోయినది అప్పటి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య సర్వే చేసి మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత దృష్టికి తీసుకొని వెళ్లగా, వారికి కెసిఆర్ తలపెట్టిన డబుల్ బెడ్ రూమ్ లో ఇల్లు ఇస్తాము అని చెప్పినారు,డబుల్ బెడ్ రూమ్ లిస్టులో సుక్క శ్రీకాంత్ పేరు రాలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని కొరుతున్నారు. ప్రస్తుతం అతని ఇంటి ముందు చిన్న గుడిసె వేసుకొని అతని భార్య పిల్లలతో నివాసం ఉంటున్నాడు. రాత్రి కురిసిన వర్షానికి సుక్క శ్రీకాంత్ శ్రీలేఖ దంపతుల గుడిసెపై భారీ వేపచెట్టు కూలడంతో గుడిసె ధ్వంసం అయినాది. కావున ప్రభుత్వం వారు సుక్క శ్రీకాంత్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ కాలాని వాసులు స్థానిక ఎమ్మెల్యేని, ప్రజా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం కరపత్రాల ఆవిష్కరణ





**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 4:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బీచ్ రాజు పల్లి గ్రామంలో మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, రాష్ట్ర రెండవ మహాసభ తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం కరపత్రాలనుఆవిష్కరించారు ఈకార్యక్రమంలో మరిపెడ మండల తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు చింత వెంకన్న, కార్యవర్గ సభ్యులు తప్పెట్ల సైదులు చింత దిలీప్ ఉన్నారు

# టీఎంజెఎఫ్ కరపత్రాల ఆవిష్కరణ






**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 4:**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, అబ్బాయి పాలెం, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మున్సిపల్ కేంద్రంలోని ,ఆర్ ,బి గెస్ట్ హౌస్ ,లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,షేక్ అఫ్జల్, పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, ఆఫీసులో , తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం,రాష్ట్ర రెండవ మహాసభ కరపత్రాలను, ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం మరిపెడ మండల అధ్యక్షులు చింత వెంకన్న, కార్యవర్గ సభ్యులు, తప్పెట్ల సైదులు ,చింత దిలీప్, తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు..

**- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 4:** అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, సోమవారం నాడు రామన్నపేట మండలంలోని బాచ్చుపల, సూరారం, తుర్కపల్లి గ్రామంలో మంజూర్కైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు ఎస్సై డి నాగరాజుసింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డిమాజీ జెడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్ మాజీ సర్పంచులు గంగుల వెంకటరాజిరెడ్డి పూస బాల నరసింహ గుత్తా.నరసింహారెడ్డి బొక్క పురుషోత్తం రెడ్డి మాజీ ఎంపీటీసీలు ఎండి రెహాన్ వెంకట్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ద బోయిన వెంకటేశం నాయకులు గోదాసు పృథ్వీరాజ్ మహమ్మద్ జమీరుద్దీన్ శివ నారాయణ కొమ్ము శేఖర్కేశ కిరణ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## గుడిసెలో జీవనం గడుపుతున్న నిరుపేదలకు అండగా బిజెపి

**నిరుపేదలకు అందవా ఇందిరమ్మ ఇళ్ళు**

**పేరు గొప్ప ఊరు దిబ్బాలాగా ఉంది కాంగ్రెసు ప్రభుత్వం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఎస్సీ కాలనీలో గుడిసెలో జీవనం గడుపుతున్న నిరుపేదలను బిజెపి పార్టీ సోమవారం రోజు కలవడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇల్లు మంజూరు చేయలేదు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గానీ ఈ ప్రభుత్వానీకి గాని ప్రభుత్వ అధికారులకు గాని ఈ పూరి గుడిసెలు కనబడుట లేదా అని ఆలేరు పట్టణ బిజెపి శాఖ ప్రశ్నిస్తుంది.

## రెండు జతల బట్టలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇవ్వాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 04:** యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల దుస్తులను అందించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం సోమవారం రోజున ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డికి ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## కరాటేలో ప్రతిభ కనబరిచిన చిన్నారులు

**- కరాటే మాస్టర్ వీరేందర్**




**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి సౌత్ ఇండియా (నేషనల్ లెవల్ ) కరాటే ఛాంపియన్స్ 2025సందేశ్ కరాటే అకాడమీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో నిర్వహించగా నెక్కొండ మండల కేంద్రానికి సంబంధించి విద్యార్థులు శోటోఖాన్ స్టైల్ విభాగంలో అద్భుతంగా రాణించారు . మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాధించిన వారిలో చిన్నారులు కె. ఆశ్వి శ్రీ, జి.ఆదిత్య, విహాన్ ఆదిత్య, వి. దీక్షిత్రెండవ బహుమతి సిల్వర్ మెడల్ సాధించిన వారిలో జి. అనిరుద్ మరియు బ్రౌన్జ్ మెడల్ ఎం.దీక్షిత లకు వరించాయి.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ వీరేందర్ పిల్లలకు చదువుతోపాటు ఫిజికల్ యాక్టివిటీస్ మానసిక శారీరక ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని, కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని కోరారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో వైశ్య రాజకీయ రణభేరి


**- ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 04:** వైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధనకై వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగిన "వైశ్య రాజకీయ రణభేరి" మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.




## కాంగ్రెసు రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి త్వరగా కోలుకోవాలని పూజలు

**● మోటాకొండూర్ శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసిన మండల కాంగ్రెసు పార్టీ నాయకులు**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా:** మోటాకొండూర్ మండలం కాంగ్రెసు పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఎల్లంల సంజీవరెడ్డి అనారోగ్యంతో హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు. సంజీవరెడ్డి మంచి మనిషి, మంచి చేసిండు, మంచే జరుగుతుంది, నిత్యం ప్రజల కోసం తప్పించే మీరు, ప్రజల ఆయుష్ పోసుకుని కోలుకోవాలని మీరు తప్పకుండా మాతోనే ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాము సంజీవన్న. మీరు ఆరోగ్యంగా త్వరగా కోలుకొని ప్రజలకు మరింత సహాయం చేయడంలో ముందుండాలి. మీ మొఖంపై చిరునవ్వు చూడాలని, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజ్ , మోటకొండూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్ , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల మల్లేష్ గౌడ్, బాల్ద శ్రీశైలం, యువజన కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ మోటకొండూరు మండలం ఉపాధ్యక్షులు జూకంటి మధు,పంతంగి ఉదయ్, ఆలేటి ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 04:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి,తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేశ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్, నాయకులు బత్తిని ఉప్పలయ్య,తండ శ్రీశైలం,ఎద్దు వెంకన్న,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, దిగోజు భరత్, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట నియోజకవర్గం ఏర్పడే వరకు పోరాటం చేస్తాం

**● రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 4:** రామన్నపేట పట్టణ కేంద్రంలో సాధన సమితి కమిటీ అధ్యక్షుడు బోడ్డుపల్లి లింగయ్య ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సాధన కమిటీ గౌరవ అధ్యక్షులు రెబ్బస్ రాములు మాట్లాడుతూ...రామన్నపేట ను నియోజకవర్గం గా ప్రకటించేంత వరకు అందరం కలిసి నిరంతరం పోరాడవలసిన అవసరం ఉంది అన్నారురాబోయే రోజుల్లో సంతకాల సేకరణ కార్యక్రమం, మరియు నియోజకవర్గ సాధన ప్రచార ర్యాలీలు అన్ని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించడం ఎమ్మెల్యే ఎంపీ, మంత్రులకు, ముఖ్యమంత్రి , మరియు డిలిమిటేషన్ కమిటీ ని ప్రధానమంత్రి వరకు వాళ్ళను కలసి వినతి పత్రాలు అందజేస్తామని...ధర్నాలు రాస్తారోకో చెయ్యడానికి కూడా సిద్ధపడుతున్నామని...ఈ న్యాయమైన పోరాటం లో ప్రతి ఒక్కరూ పాల్గొని పోరాడి నియోజకవర్గం సాధించుకుందాం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్, నల్ల నరేందర్ వర్కాల గోపాల్, ఎం.డి ఫజల్, గంగాపురం యాదయ్య ,గడ్డం యాదగిరి, కునూరు కృష్ణ ఎర్ర బిక్షపతి, యదాసు లక్ష్మన్ ,శ్రీ రామోజు నర్సింహ్మ చారి, పెండెం రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## పాపన్న జయంతి కార్యక్రమాల్లో పాల్గొనాలని డీసీపీకి ఆహ్వాన పత్రం

**● కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 4:** సర్వాయి పాపన్న ఫస్ట్ 18 జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని డిసిపి కి ఇన్విటేషన్ ఇవ్వడం జరిగింది వారు తప్పకుండా హాజరవుతానని హామీ ఇవ్వడం జరిగింది డీసీపీని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల రవి) జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల మల్లేష్ గౌడ్ భువనగిరి మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ మండల గౌరవ అధ్యక్షులు కట్టెకోల హనుమంత్ గౌడ్ ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి రాగటి యాదగిరి గౌడ్ రామన్నపేట మండల కార్యదర్శి కోనూరు సుధాకర్ గౌడ్ పాల్గొనడం జరిగింది

## పారుపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పారుపల్లి గ్రామంలో సోమవారం రోజున కె హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్స్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన కె హెచ్ ఆర్ ఫౌండర్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి.వారు మాట్లాడుతూ మల్లారెడ్డి ఆసుపత్రి వారి అనుబంధంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని పేదలు దూరప్రాంతల్లోనీ ఆసుపత్రులకు వెళ్ళాలంటే వ్యయప్రయాసలతో కూడుకొన్నది అని అన్నారు. తమ దగ్గరకు వచ్చి ఉచితంగా వైద్యం అందించటానికి వచ్చిన వైద్య సిబ్బందికి సహాకారాన్ని అందించాలని ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, ఆత్మకూరు(ఎం), సింగారం ఎంపిటిసిలు యాస కవిత ఇంద్రారెడ్డి, పల్లెర్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి,కోరటికల్ మాజీ సర్పంచ్ కోడిమాల యాదగిరి గౌడ్,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య గౌడ్, బిజ్జాల సోమరాజు ,దుంపల కిషన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, ఉప్పలయ్య, మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులు వారి బృందం, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## షటర్ల నిర్వహణ లేకపోవడంతో షటర్లకు రంధ్రాలు పడి వృధాగా పోతున్న వరద నీరు

**● వీర్ల చెరువులోకి రావలసిన నీరు రాకుండా వృధాగా బిక్కేరులోకి... ● ప్రభుత్వం చిన్న నీటి వనరులను పట్టించుకోకపోవడంతో చిన్న నీటి పారుదల వ్యవస్థ నిర్వీర్యం**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 04:**45 సంవత్సరాల క్రితం నిర్మించిన రాయిపల్లి బిక్కేరు వాగు పైన కత్వ ద్వారా ఆత్మకూరు(ఎం)లో ఉన్న వీర్ల చెరువుకు సాగునీటి అవసరాలు తీర్చడం కొరకు చిన్న నీటి పారుదల శాఖ ద్వారా ఈ నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. ఇంతకుముందు చిన్న నీటి పారుదల శాఖలో, వర్క్ ఇన్స్పెక్టర్లు,లష్కర్లు ఉండేవారు. షట్టర్ల నిర్వహణ, కాలువల నిర్వహణ, తూముల నిర్వహణ చేపట్టేవారు. ఇప్పుడు చిన్న నీటిపారుదల శాఖలో అలాంటి వారిని నియమించడం లేదు. షట్టర్ల నిర్వహణ లేకపోవడంతో, షటర్లకు రంధ్రాలు పడి వృధాగా వరద నీరు బిక్కేరు వాగులోకి వెళ్ళిపోతున్నాయి, అలా వెళ్ళిపోవడంతో వీర్ల చెరువులోకి నీళ్లు రావడం తగ్గిపోతుంది. వీర్ల చెరువు నిండినట్లయితే రాయిపల్లి, ఆత్మకూరు(ఎం) గ్రామాల రైతులకు భూగర్భ జలాల నీటిమట్టం పెరుగుతుంది. ప్రభుత్వాలు చిన్న నీటి వనరులను పట్టించుకోక పోవడంతో, చిన్న నీటి పారుదల వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. మోరిపిరాల గ్రామ చెరువులోకి వెళ్లే గ్రావిటీ డిజైన్ లోపంతో, సాంకేతికంగా కాలువ నిర్మాణం సరిగ్గా నిర్మాణం చేయక పోవడంతో మొరిపిరాల చెరువులోకి వెళ్లవలసిన నీళ్లు వెళ్లలేక పోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు, రాయిపల్లి కత్వను పునర్నిర్మాణం చేసినట్లయితే, ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంతోపాటుగా, రాయిపల్లి, మొరిపిరాల గ్రామాల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని రైతులు ప్రభుత్వాన్ని, అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## కాంగ్రెస్ అసమర్థ పాలనతోనే రాష్ట్రంలో అభివృద్ధి కుంటునపడింది..

**● నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 4:** ఇచ్చిన హామీలు తుంగలోతొక్కారు, డైవర్షన్ పాలిటిక్స్ పై శ్రద్ధ పెట్టారు.సాగు, తాగు నీరులేక నల్లగొండ జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఐరన్ లెగ్ రేవంత్ రెడ్డి సిఎం అయిన తరువాత నాటి నుండి వర్షాలు తగ్గిపోయాయి.నీటిని సద్వినియోగం చేసుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అవ్వడంతోనే భూరగ్భ జలాలు అడుగంటిపోయాయి. రెండు సంవత్సరాల నుండి నల్లగొండ జిల్లా ప్రజలు నీటి విషయంలో అరిగోస పడుతున్నారు.గతేడాది శ్రీశైలం గేట్లు ఎత్తి మూడు నెలలయినా నాగార్జున సాగర్ ద్వారా జిల్లాకి నీరు ఎందుకు ఇవ్వలేదో ప్రభుత్వం చెప్పాలి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి నీటి విషయంలో నల్లగొండ జిల్లాకి తీవ్ర నష్టం జరిగింది.శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా మనకు వచ్చే నీటిని సద్వినియోగం చేసుకోవడంలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఫెయిల్ అయ్యారు.ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అలసత్వంతోనే నల్లగొండ జిల్లా చెరువులు నింపలేకపోయారు.ఇప్పటికైనా ప్రభుత్వం సోయి తెచ్చుకొని నల్లగొండ జిల్లాకి నీళ్లు ఇచ్చే ప్రయత్నాలు చెయ్యండి...పక్క రాష్ట్ర ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి దాసోహం అయ్యి నీటిని ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తున్నారు...కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాలో అత్యధిక పంటలు పండాయి...కేసీఆర్ ఉన్నపుడు నాణ్యమైన 24 గంటలు కరెంటు, ప్రాజెక్టులతో జిల్లా శష్యశ్యామలం అయ్యింది...దేశం గర్వించదగ్గ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి యావత్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ దే...రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి అభివృద్ధి మాత్రం శూన్యం..జిల్లాకి సీఎం అనేకసార్లు వచ్చిన ఒక్క పైసా కూడా ఇచ్చిన దాఖలాలు లేవు...స్థానిక సంస్థల ఎన్నిక కోసమే సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ అంటూ హంగామా...కేసీఆర్ హయాంలో నకిరేకల్ నియోజకవర్గంలోనీ చెరువులన్నీ వర్షాకాలం మాదిరే నీటితో కళకళలాడేవి...నకిరేకల్ నియోజకవర్గంలో మట్టి అమ్ముకునేందుకు చెరువులు ఎండబెడుతున్నారని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు...చెరుకుపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో విచ్చలవిడిగా చెరువుల్లో మట్టిని అమ్ముతున్నారు...స్థానిక ప్రజా ప్రతినిధి సోషల్ మీడియా ఆర్భాటం తప్ప పనిపై ధ్యాస లేదు... ఇప్పటికైనా రాజకీయాలుమాని ప్రజల అవసరాలు తీర్చడంపై దృష్టి పెట్టండి...

# చదువు చెరగని ఆయుధం విద్య ఉంటే మత్తు నుంచి విముక్తి

● డ్రగ్స్ అవగాహన సదస్సులో డాక్టర్ సామ రవీందర్ రెడ్డి సందేశం







**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 04:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్‌లో యునైటెడ్ యూత్ కరేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "డ్రగ్స్ ఫ్రీ షాద్‌నగర్" అవగాహన కార్యక్రమం ప్రభావవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ సామ రవీందర్ రెడ్డి (అసిస్టెంట్ ప్రొఫెసర్), చదువులో కృషి పెడితే మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండగలమన్నారు. "పేదరికం అడ్డంకి కాదు – అలవాట్లు మారితే, యువత ఆఫీసర్ స్థాయికి ఎదగగలదు" అని సూచించారు. అలాగే డ్రగ్స్ ఎలా వస్తాయో, వాటి వినియోగం ఎలా జరుగుతోందో వివరిస్తూ, వైద్యపరంగా ఉపయోగించే ఔషధాలను అవసరానికి మించినగా వాడడం – అదే 'డ్రగ్ అబ్యూస్' అని వివరించారు. మత్తు పదార్థాల వాడకంతో విద్యార్థి జీవితం మాత్రమే కాదు, కుటుంబాలు, సమాజం కూడా నష్టపోతాయని చెప్పారు. "చదువు, లక్ష్య సాధన దిశగా ప్రయాణిస్తే, మత్తుకు అవకాశం ఉండదు" అంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్స్ స్పెషల్ టీం ఎస్పీ సీతారాం, షాద్‌నగర్ ఏసీపీ చంద్రశేఖర్, సీఐ విజయ్ కుమార్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. స్థానిక కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి





**తొలి అక్షరం/ములుగు జులై 4:** ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రం లోని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి పరిసరాలను, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ, ఇన్‌పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్‌లో రక్త పరీక్షల పరికరాలు, శస్త్రచికిత్స గదులను, ఆయన పరిశీలించి వైద్యాధికారులు, రోగులకు అందిస్తున్న బోజన సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో అందిస్తున్న వైద్యసేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని వివరించారు. ఆసుపత్రి రోజుకు ఎంత మంది ప్రజలు వైద్య సేవలకు వస్తున్నారని, రోజుకు ఎంతమంది వైద్యసేవలకు వస్తున్నారని అడుగగా 150 నుండి 200 మంది వరకు వస్తున్నారని ఓపి. సేవలు పెంచాలని వైద్యులను ఆదేశించారు. వైద్య సేవలకు ఎలాంటి వ్యాధితో బాధపడే వారు వస్తున్నారని వైద్యాదికారులను అడిగి తెలుసుకుని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్ని సమయాలలో వైద్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. 24 గంటల పాటు సేవలు అందుబాటులో ఉండాలని, తప్పనిసరి వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు. అలాగే పాము, కుక్క కాటు వంటి ప్రమాదాల నివారణకు అవసరమైన మందులు, వ్యాక్సిన్ అన్నివేళల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ చంద్ర శేఖర్, , తదితరులు పాల్గొన్నారు.

# డి.ఎస్.ఎఫ్.ఐ రాష్ట్రస్థాయి కోర్ కమిటీ నిర్మాణం



**తొలి అక్షరం/నర్సింహులపేట ఆగస్టు 4:** డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి జనరల్ బాడీ సమావేశం, సోమవారం రోజున హైదరాబాదులోని డి.ఎస్.ఎఫ్.ఐ ప్రధాన కార్యాలయంలో డిఎస్ఎఫ్ఐ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ ఆధ్వర్యంలో నిర్వహించి, తెలంగాణ రాష్ట్రస్థాయిలో ఏడుగురు సభ్యులతో కూడిన కోర్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది, నర్సింహులపేటకు చెందిన ఎర్ర దిలీప్ కుమార్ కు కోర్ కమిటీలో స్థానం, కల్పించి ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల( ప్రధాన విశ్వవిద్యాలయాలకు) ఇన్చార్జిగా నియమించిన జాతీయ కమిటీ, ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో విద్యావ్యవస్థలో ఉన్నటువంటి సమస్యల పట్ల, విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన డి ఎస్ ఎఫ్ ఐ జాతియ అధ్యక్షులు డాక్టర్ వివేక్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ

● ముఖ్య అతిదులుగా నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి






**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నూతనంగా ఎన్నుకోభడిన డీసీసీ ప్రదాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ,ఈదునూరి సాయికృష్ణ,కుసుమ చెన్నకేశవులు కె వి సుబ్బారెడ్డి,ని శాలువాతో సత్కరించిన పత్తిపాక కాంగ్రెస్ పార్టీ నాయకులు. నెక్కొండ మండలం పత్తిపాక గ్రామానికి చెందిన లావిడియా రమేష్ వారి ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమానికి హాజరైన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,ఈదునూరి సాయికృష్ణ డిసిసి ప్రధాన కార్యదర్శి నర్సంపేట కోర్టు ఏ జి పి అద్వకేట్ బండి శివకుమార్,రామాలయ కమిటీ చైర్మన్ కోమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఈదునూరి ప్రభాకర్, పత్తిపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వుసిల్లపటి రాజు,పసునూరి లక్ష్మీనారాయణ, బొల్లబోయిన సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 13న చేయూత పెన్షన్ దారుల చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

● ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం లోని స్థానిక రహదారి బంగ్లాలో ఎమ్మార్పియస్ ఆలేరు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి,చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేత్రుత్వంలో 2007 నుండి మనవీయ కోణంలో పెన్షన్ పెంపు కోసం ఉద్యమాలు నిర్మించి ఫలితాలు రాబట్టడం జరిగిందని దశల వారీగా వి ఎచ్ పి యస్ ఎమ్మార్పియస్ చేసిన పోరాటాల తోనే పాలక వర్గాలు పెన్షన్లు పెంచడం జరిగిందని ఆగస్టు 13న హైదరాబాద్ లోని ఎల్ బీ స్టేడియంలో చేయూత పెన్షన్ దారుల గర్జన వి ఎచ్ పి యస్, ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని పెన్షన్లు పెంపు కోసం చేయూత పెన్షన్ దారులు గ్రామ గ్రామాన స్వచ్ఛందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పియస్ తొలితరం నాయకులుజాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు కందుల నర్సింగ్ రావ్ మాదిగ, వికలాంగుల, వృద్దాప్య, వితంతువులు,ఒంటరి మహిళల, గీత కార్మిక, చేనేత కార్మిక, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు లోడి ధనుంజయ్య గౌడ్,సందేపల్లి రాంనర్సయ్య మాదిగ,పర్రె రమేష్ మాదిగ, ఆడెపు శ్రీనివాస్ మాదిగ, గ్యార సోమయ్య మాదిగ, గ్యార సూరి,తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ అసెంబ్లీకి విద్యుత్ కాంతులు..

● ఇటీవలే ఉప ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమస్యలు.. ● విద్యుత్ శాఖ సీఎండీని కలిసిన ఎమ్మెల్యే.. ● నియోజకవర్గానికి అవసరం మేరకు భారీ మంజూరులు.. ● విద్యుత్ సమస్యల నివారణ కోసం 32 కిలోమీటర్ల మేరకు కండక్టర్ వైర్లు ● 74.2 కిలోమీటర్ల మేరకు కేబుల్ వైర్లు ● 798 విద్యుత్ స్తంభాలు, 79 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు ● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 04:** విద్యుత్ సమస్యలతో తరచూ అంధకారం, లోవోల్టేజి తదితర సమస్యలు ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి.. ఈ నేపథ్యంలో గత నెల జులై 19న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే సమస్యలను లిఖితపూర్వకంగా వివరించారు. పరిష్కారాలను సాధించారు. వివరాల్లోకి వెళితే..**సమస్యలు ఇలా..** ఇటీవల షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రజలను నేరుగా కలుసుకొని సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందడుగు వేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పురపాలికతో పాటు నియోజకవర్గంలోని మండలాలన్నీ తిరిగి ఆయన విద్యుత్ సమస్యలను సేకరించారు. తరచూ విద్యుత్ కోతలులో వోల్టేజ్ సమస్యలను ఆయన తెలుసుకున్నారు. గతంలోనే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సూచన మేరకు విద్యుత్ శాఖ సీఎండి వద్దకు వెళ్లి కలిసిన ఆయన ఇక్కడికి విద్యుత్ సమస్యలను కూలంకషంగా ఆయనకు వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. **వరాలు ఇలా..** ఇక నియోజకవర్గానికి సంబంధించి సిఎండి ముషారఫ్ అలీ ఫరూకీ పలు వరాలను అందించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిఫారసుందరకు పలు సమస్యలను తీర్చుతూ మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. షాద్ నగర్ అసెంబ్లీ పరిధిలోని కొత్తూరు, నందిగామ, షాద్ నగర్, కొందుర్గు, కేశంపేట, చౌదరిగుడా మండలాలలో విద్యుత్ సమస్యల నివారణ కోసం 32 కిలోమీటర్ల మేరకు కండక్టర్ వైర్లు, 74.2 కిలోమీటర్ల మేరకు కేబుల్ వైర్లు, 798 విద్యుత్ స్తంభాలు, 79 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎండీకి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వార్డుల వారీగా పర్యటన చేపట్టామని, ప్రజల సమస్యలు తీర్చేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# మృతదేహానికి నివాళులు

- అర్పించిన నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 4:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు మెట్టు నర్సింహా రెడ్డి సార్ తండ్రి గారైన మెట్టు మోహన్ రెడ్డి అనారోగ్యం తో మరణించగా వారి మృతదేహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి మండలకాంగ్రెస్ పార్టీ కోశాధికారి కొల్లి వెంకటసుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు,మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి, కొల్లి కృష్ణ రెడ్డి,బత్తుల చిన్న సుబ్బారెడ్డి,బిక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మహిళా శక్తి భవనాలు మంజూరు చేయండి..

● సెర్ప్ సీఈఓ దివ్యకు ఎమ్మెల్యే శంకర్ వినతి..

● ఫరూక్ నగర్, చౌదరిగుడా, నందిగామ మండలాల కోసం మూడు కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 04:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో మహిళా శక్తి భవనాలను మంజూరు చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సెర్ప్ సీఈఓ దివ్యకు ఎమ్మెల్యే శంకర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం రాజధానిలో అధికారిని కలుసుకున్న ఆయన మండలంలోని ఫరూక్ నగర్, చౌదరిగుడా, నందిగామ మండలాలలో భవనాల నిమిత్తం ఒక్కో భవనానికి కోటి రూపాయల చొప్పున మూడు కోట్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వీటిని మంజూరు చేసేందుకు ఆమె సానుకూలత వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయన తెలిపారు.

# ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 4:** రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో నిర్వహించిన ఉచిత పశువెద్య శిబిరాన్ని ప్రారంభించిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి మాజీ సర్పంచులు గంగుల వెంకట రాజి రెడ్డి పూస బాల నరసింహ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ద బోయిన వెంకటేశం మాజీ ఎంపిటిసి ఎండి రెహాన్ కేస సందీప్ పశు వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు



# చిన్న గూడూరు మండల కేంద్ర శివారులో భారీగా నిషేధిత గంజాయి పట్టివేత..

- నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీస్‌లు..



**తొలి అక్షరం/చిన్న గూడూర్ ఆగస్టు 4:** చిన్నగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వాహిస్తుండగా అనుమానస్పదంగా ప్రవర్తిస్తున్న ముగ్గురు వ్యక్తులను పరిశీలించగా వారి దగ్గర ఉన్న బ్లూ కలర్ బ్రీఫ్ కేస్ లో 12.440 కేజీల ఎండిన గంజాయిని తరలిస్తున్నారు అట్టి ముగ్గరిని పట్టుకొని వారి వివరాలు తెలుసుకొనగా 1.లునావత్ సుమన్ రాందాస్, వయస్సుబీ 28 సంవత్సరాలు, లంబాడా, వ్యవసాయం, జగ్యా తండా గ్రామం, కురవి మండలం 2. ఎలమశెట్టి సాయి కుమార్ వెంకన్న, వయస్సు:29 సం.లు,BC-గౌడ్, కూలీ, సూదనపల్లి గ్రామం, కురవి మండలం 3. పిట్టల రమేష్ వెంకటయ్య, వయస్సు: 34 సంవత్సరాలు, BC- గూడ, వ్యవసాయం, మన్నెగూడెం గ్రామం చిన్నగూడూరు మండలం వారిపై వెంటనే ఎఫ్ఐఆర్ నామోదు చేసి వారిని రిమాండ్ చేసినట్లు స్థానిక ఎస్సై ప్రతాప్ రెడ్డి తెలిపారు

# చెట్లు లేకుంటే మానవ మనుగడ లేదు

- హరిత మిత్ర అవార్డు గ్రహీత (రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది 2018)...ధైద వెంకన్న.

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 4:** మానుకోట పట్టణంలో తీగల సత్యనారాయణ కాలనీలో టీచర్ ఏడెల్లి యాకయ్య పద్మ దంపతుల నూతన గృహ ప్రవేశం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి వారికి గులాబి మొక్కను బహుకరించిన ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత. (రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవార్డు 2018) దైద వెంకన్న. వెంకన్న మాట్లాడుతూ మానవులు చేసిన తప్పిదాలకు ఈ రోజు మొక్కలు నాటే పరిస్థితి వచ్చిందని ప్రతి ఒక్కరు మన తప్పిదాలను తెలుసుకొని ఏదో ఒక సందర్భంలో మొక్కలు నాటాలని అన్నారు.అమ్మ మనకు జన్మనిస్తే చెట్టు గాలిని ఇచ్చి మనకు పునర్జన్మ ను ఇస్తుందని అందుకే అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని తెలిపారు. ఉపాధ్యాయురాలు తెలుకుంట్ల సునీత.కుమారుడు నవీన్ పాల్గొన్నారు.



# శుద్ధి చేసిన తాగునీటిని ప్రతి గడపకు అందించాలి

- మునుగోడు నియోజకవర్గానికి 70 ఎమ్ ఎల్ డి అవసరం
- లింగోటం నుండి 70 ఎమ్ ఎల్ డి తీసుకునేలా ప్రణాళిక
- ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పని పట్ల నిబద్ధత ఉన్న అధికారులే ఇక్కడ ఉండండి,టైం పాస్ చేసే అధికారులు ఇక్కడ ఉండొద్దు
- ఇకనుండి ప్రతినెల తాగునీటి సరఫరా పైన సమీక్ష నిర్వహిస్తా
- మిషన్ భగీరథ అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 04:** మునుగోడు నియోజకవర్గానికి సరిపడా శుద్ధిచేసిన త్రాగునీరు అందించాలంటే లింగోటం నుండి 70 ఎంఎల్డి నీటిని తీసుకోవాలన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ప్రస్తుతం లింగోటం వద్ద 70ఎంఎల్డీ నీరు లభిస్తున్నప్పటికీ దేవరకొండ నియోజకవర్గం కూడా ఇక్కడినుండే తాగునీటి సరఫరా అవుతుంది. అయితే దేవరకొండ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 50 ఎంఎల్డీ నీటిని అందించే విధంగా నీటి శుద్ధి ప్లాంట్లను నిర్మిస్తేనే ఇది సాధ్యమవుతుందన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రభుత్వ లెక్కల కంటే అత్యధికంగా జనాభా నివసిస్తున్నారని పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రస్తుతం మిషన్ భగీరథ నీరు సరిపోవడం లేదన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ నారాయణపూర్ మండలాలకు ప్రతిరోజు సరిపడా శుద్ధి చేసిన తాగునీటిని అందించాలంటే లింగోటం నుండి 70 ఎంఎల్డీ నీటిని తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కాంటురు రేఖల ప్రకారం లింగోటం నుండి అందించడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని అన్నారు.గ్రామాలలో శుద్ధిచేసిన మిషన్ భగీరథ నీరు అందించాల్సిన బాధ్యత మిషన్ భగీరథ అధికారులపైనే ఉందని బోర్ వాటర్,మిషన్ భగీరథ వాటర్ వేర్వేరు పైపులైన్ల ద్వారా అందించాలన్నారు. గ్రామాలలో నీటి సరఫరా ఎలా ఉంది,మిషన్ భగీరథ నీటికి ప్రత్యేకమైన వాటర్ ట్యాంకులు ఉన్నాయా లేవా, మిషన్ భగీరథ నీరు ప్రతి నివాసానికి పంపిణీ చేసే విధంగా ప్రపోజెన్సు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నీరే మనిషికి జీవనాధారం అని శుద్ధి చేయని నీటిని తాగడం వల్ల ప్రజలు 90% రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి మనిషి తక్కువ తిని ఎక్కువ నీరు తాగితేనే ఆరోగ్యంగా ఉంటారని ఎక్కువ నీరు తాగాలంటే మిషన్ అధికారులు బాగా పనిచేయాలని చురకలు అంటించారు. ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పని పట్ల నిబద్ధత ఉన్న అధికారులు ఇక్కడ ఉండాలని టైంపాస్ చేసే అధికారులు ఇక్కడ ఉండొద్దని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన గురుతర బాధ్యతలు మిషన్ భగీరథ అధికారులపైన ఉన్నదన్నా విషయాన్ని మర్చిపోవద్దన్నారు.మిషన్ భగీరథ నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మిషన్ భగీరథ నీటి సరఫరా పై ఇప్పటినుండి ప్రతి నెల సమీక్ష నిర్వహిస్తామన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అన్ని మండలాల ముఖ్య నాయకులతో పాటు ఈఈ భువనగిరి కరుణాకరన్,ఈఈ లక్ష్మీనారాయణ,ఈ ఈ శాంతి కుమారి,డిఈ లు దీన్ దయాల్, సంపత్ లు,ఏఈలు పాల్గొన్నారు.

# అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నతంగా ఎదగాలి..

- ఇంటర్పీ నియర్ షిప్ సాధించడానికి సింబియాసిస్ యూనివర్సిటీ మెరుగైన వేదిక..
- విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు..
- రాష్ట్రప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేస్ రంజన్..
- సమాజంలో ఉన్నతమైన జీవనం కొనసాగించాలి..
- క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేదించాలి..
- సైబర్ క్రైమ్ డిసిపి సాయి శ్రీ..
- అట్టహాసంగా ప్రారంభమైన సింబయోసిస్ దీక్షారంబ్ - 2025 వేడుకలు..





**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 04:** నేటి యువత తమకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ పిలుపునిచ్చారు. సోమవారం నందిగామ మండలంలోని సింబయోసిస్ డీమ్డ్ యూనివర్సిటీలో ఎస్ ఐ టి డైరక్టర్ డాక్టర్ రజినీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షారంబ్ - 2025 ప్రారంభోత్సవ వేడుకలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆగస్టు 4 నుండి 16 వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకల్ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ పాటు కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిసిపి సాయి శ్రీ, యూఎస్ ఆర్మీ రీసెర్చ్ సైంటిస్ట్ డాక్టర్ విజయకుమార్ మిశ్రా, ప్రముఖ సంస్థ జెలిస్ ఇండియా హెడ్ వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అనంతరం దీక్షారంబ్ వేడుకలో విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జేయేస్ రంజన్ మాట్లాడుతూ పలు సూచనలు సలహాలు అందించారు. గతంలో తాను త్రిబుల్ ఐటీల్లో జరిగే సమావేశాలకు హాజరయ్యే వాడినని ఆ సమయంలో అక్కడ ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసుకున్న వారికి వచ్చిన ప్లేస్మెంట్ గురించి ఒకరి యాజమాన్యాలు తెలిపేవన్నారు. అయితే ఉన్న విద్యార్థుల్లో ఇంజనీరింగ్ పూర్తి చేసి ప్లేస్మెంట్లు రానివారు ఎంతమంది ఉన్నారు..? వారికి ప్రెస్ మీట్ రాకపోవడానికి కారణాలను అడిగి తెలుసుకునే వాడినని చెప్పుకొచ్చారు. ఆ సందర్భంలో తనకు తెలిసిన విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. అక్కడ చదివిన విద్యార్థులు ఎక్కువగా సొంతంగా ఇంటర్ పెర్నియర్ షిప్ ( ఏదైనా కొత్త ప్రాజెక్టు ద్వారా సొంతంగా ఉద్యోగాల కల్పన వంటి అంశాలు) పై మక్కువ చూపడం, మరి కొంతమంది ఉన్నచ చదువుల కోసం ఇతర దేశాలకు, సొంత కంపెనీలు ప్రారంభించేందుకు మక్కువ ఉన్నవారు ఆ ప్లేస్మెంట్లకు దూరంగా ఉన్నట్లు తెలిసింది అన్నారు. ఎంటర్ప్రెర్నియర్ షిప్ కోసం ఒక ప్రత్యేక వ్యవస్థ అవసరమవుతుందని ఇందుకోసం ప్రత్యేకంగా ప్లేస్మెంట్స్ సెల్ తో పాటు ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటివి ఎన్నో అవసరమవుతుందని, వాటిని వెతుక్కుంటూ కొంతమంది విద్యార్థులు ఎక్కడెక్కడికో పరుగులు పెడుతున్నారన్నారు. హైదరాబాద్ కు చేరువలో ఉన్న సింబయోసిస్ యూనివర్సిటీలో ఎంటర్ప్రెర్నియర్షిప్ వంటి లక్ష్యాలను సాధించేందుకు అన్ని సౌకర్యాలు కలిగి ఉండటం చూసిన తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. సింబయోసిస్ యూనివర్సిటీనీ ఎంచుకుని విద్యార్థుల తల్లితండ్రులు మంచి నిర్ణయం తీసుకున్నారని, విద్యార్థులు ఈ అవకాశాన్ని తమకు అనుకూలంగా మలుచుకొని విజయం దిశగా అడుగు వేయాలని ఆకాంక్షించారు. అనంతరం సైబర్ క్రైమ్ డిసిపి సాయి శ్రీ మాట్లాడుతూ జీవితం అనేది కేవలం చదువు, జాబ్, డబ్బు సాధించడం మాత్రమే కాదని, మన జీవితంలో జరిగే ప్రతి సంఘటన సమాజానికి ముడిపడి ఉంటుందన్నారు. ప్రతి మనిషి జీవితంలో శ్రద్ధ, ఆసక్తి , క్రమశిక్షణ వంటి అంశాలు ఎంతో ముఖ్యమన్నారు. చదువుతోపాటు సమాజంలో ఉన్నతమైన జీవనం సాగించే విధంగా ప్రతి ఒక్కరూ తమ విధివిధానాలను రూపొందించుకోవాలని తెలిపారు.

# డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపిన దమ్మునోడు రేవంత్ రెడ్డి




- నాయకులు, సెలబ్రిటీలు సైతం డ్రగ్స్ కు బానిసలు అయ్యారు
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంచలన విమర్శలు
- యునైటెడ్ యూత్ కరేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "డ్రగ్ ఫ్రీ" షాద్ నగర్ కార్యక్రమం
- యాంటి నార్కోటిక్ బ్యూరో పి సీతారాం, సైదులు, డీఎస్పీ సైదులు, ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్ తదితరులు
- డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిం చడమే అందరి లక్ష్యమని అధికారుల పిలుపు
- 1500 మంది విద్యార్థులతో డ్రగ్స్ ఫ్రీ షాద్ నగర్ కార్యక్రమం విజయవంతం
- విజయ కార్డియాక్ ఆసుపత్రి అధినేత డాక్టర్ చందూలాల్ రాథోడ్ సౌజన్యంతో కార్యక్రమం
- యూత్ కరేజ్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే, పోలీసు శాఖ




**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 04:** తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లలో విచ్చలవిడిగా డ్రగ్స్ దందాలు నడిచాయని, నాయకులు సైతం డ్రగ్స్ కు బానిసలు అయ్యారని భవిష్యత్తు ఉన్న రాష్ట్రాన్ని నాశనం చేశారని యువత మత్తు వైపు ప్రేరేపితం చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో దమ్ము ధైర్యంతో డ్రగ్స్ ఫ్రీ తెలంగాణగా మార్చేందుకు ఉక్కు పాదం మోపారని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఈడెన్ ప్లాజాలో యునైటెడ్ యూత్ కరేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక విజయ కార్డియాక్ ఆసుపత్రి అధినేత డాక్టర్ చందూలాల్ రాథోడ్ సౌజన్యంతో సుమారు 1500 మంది విద్యార్థులతో "డ్రగ్స్ ఫ్రీ షాద్ నగర్" కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఫౌండేషన్ సభ్యులు ఆహ్వానించగా యాంటి నార్కోటిక్ బ్యూరో పి సీతారాం, సైదులు, డీఎస్పీ సైదులు, ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీఖాన్ బాబర్ స్థానిక నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిం చడమే అందరి లక్ష్యమని అన్నారు. యాంటీ డ్రగ్ సమాజాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు విద్యార్థులపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని మత్తుకు బానిసలుగా మారి వారి ఆశయాలను వమ్ము చేయకూడదని ఎమ్మెల్యే కోరారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి యువత భాగస్వామ్యం కావాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలలో డ్రగ్స్ గంజాయి తదితర మొత్తుపదార్థాలు విచ్చలవిడిగా వాడేవారని, కానీ ముఖ్యమంత్రి రెడ్డి ఎంతో ధైర్య సాహసాలతో వాటిని నిర్మూలించేందుకు డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాయకులు సైతం డ్రగ్స్ కు బానిసలు అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేశారు. యాంటి నార్కోటిక్ బ్యూరో పి సీతారాం, సైదులు, డీఎస్పీ సైదులు, ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు, ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా, తరలించినా సమాచారం అయ్యా బాధ్యతగల సంస్థలకు సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్‌రహిత సమా జంతో రాష్ట్రంలాగే దేశం ఉన్నతంగా ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా మారాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు అందరూ కలిసి డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేశారు. యునైటెడ్ యూత్ కరేజ్ ఫౌండేషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయా శాఖల అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ చందులాల్ రాథోడ్, ప్రముఖ మహిళ న్యాయవాది సబియా సుల్తానా, చెంది తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, అదేవిధంగా యూత్ కాలేజ్ అసోసియేషన్ నిర్వాహకులు ఉస్మాన్, సోహెల్, ముతలీఫ్ జామి, వంశీ కృష్ణ, అక్రమ్, షోయబ్, నాగరాజ్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# చెర్లపాలెం గ్రామంలో అబయజనేయ స్వామి ఆలయ విగ్రహ పునఃప్రతిష్ఠాపన

- ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి
- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సి రాజేందర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 4:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని చెర్లపాలెం గ్రామంలో శ్రీ అబయజనేయ స్వామి వారి ఆలయ విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం శ్రద్ధాభక్తులతో వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతులు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సి రాజేందర్ రెడ్డి దంపతులు, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సభలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. చెర్లపాలెం గ్రామానికి ఈ ఆలయం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. గ్రామస్థుల ఏకాగ్రతతో, సమిష్టి కృషితో పునఃప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరుగుతున్నందుకు హర్షించటం జరుగుతోంది. దేవుడి ఆశీస్సులతో గ్రామానికి శాంతి, సమృద్ధి కలగాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఈ ఆలయం మా స్వగ్రామంలో ఉండటం మాకు గర్వకారణం. భక్తుల భక్తిశ్రద్ధలతో ఆలయం పునఃప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరగడం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామస్తుల ఐక్యతకు ఇది నిదర్శనం" అని తెలిపారు.. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ. అంజనేయ స్వామి భక్తులకు ఈ ఆలయం ప్రేరణ స్థలమవుతుంది. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి సాంప్రదాయ విలువలు, ధార్మిక చైతన్యాన్ని అందిస్తాయి" అని అన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది. అనంతరం ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానం నిర్వహించబడింది. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, భక్తజనులు తదితరులు పాల్గొన్నారు..

# బోనాల పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు

## మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు4:** బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు సోమవారం అంబేద్కర్ నగర్లోని ముత్యాలమ్మ టెంపుల్ దగ్గర సిఐ గణేష్ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొనుగోటి సోమేశ్వరరావు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. బోనాల పండగ ధార్మిక ఉత్సవాలకు మణిహారం మాతృ శక్తికి అంకితమైన ఈ బోనాల ఉత్సవం నగరానికి ఆధ్యాత్మిక వెలుగు నింపుతుందని అని అన్నారు. తొర్రూర్ భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని శానిటేషన్. త్రాగునీరు. విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాట్లలో ఇప్పటికే మున్సిపల్ సిబ్బంది నిమగ్నమయ్యారని అని అన్నారు. కావున భక్తులు తీసుకువచ్చే బోనాలు అమ్మవారికి సమర్పించి ఆనందంగా పండగను జరుపుకోవాలని కోరారు. సీఐ గణేష్ మాట్లాడుతూ. బుధవారం జరిగే బోనాల పండుగ తొర్రూరు పట్టణ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఇది కేవలం భక్తి భావన మాత్రమే కాదని ఒక కుటుంబ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే సందర్భం అని అన్నారు. పోతరాజుల ఆటలు డప్పులు నృత్యాలు మతపరమైన ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తాయని కావున తొర్రూరు పట్టణ ప్రజలు టెంపుల్ కి వెళ్లేదారిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు సహకరించాలని టెంపుల్ మొత్తం సీసీ కెమెరా సర్వే లైన్స్ లో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్ మున్సిపల్ మాజీ చైర్మన్ రామచంద్రయ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ మచ్చ సురేష్ కాంగ్రెస్ నాయకులు దొంగరీ శంకర్. బిజ్జాల అనిల్. మనోహర్. కుశాల్ అశోక్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

# పాలమూరు ప్రజ వీరుడు పండుగ సాయన్న జయంతిని అధికారికంగా ప్రకటించాలి

- తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ కలిసిన షాద్ నగర్ ముదిరాజ్ సంఘ నాయకులు
- ముదిరాజులకు ఆర్థిక సామాజిక రాజకీయ విద్యా ఉద్యోగ అన్ని రంగాలలో సముచిత న్యాయం కల్పించాలి అని డిమాండ్




**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 04:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజు ని కలిసి తెలంగాణ పాలమూరు ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలి మరియు పాలమూరు జిల్లాకు పండుగ సాయన్న జిల్లాగా మార్చాలి అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు ఆర్థిక సామాజిక రాజకీయ విద్యా ఉద్యోగ అన్ని రంగాలలో సముచిత న్యాయం కల్పించాలి అని షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంల్ షాద్ నగర్ తాలూకా అధ్యక్షులు మంగా వెంకటేష్ ముదిరాజ్, షాద్ నగర్ తాలూకా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు సముచిత న్యాయం జరగాలని స్థానిక ఎలక్షన్లో జనాభా ప్రాతిపదికన ఎంపిటిసి జడ్పిటిసి కౌన్సిలర్స్ ఇవ్వాలని అవసరమైతే బీసీ కులాలను కలుపుకొని పోరాటం చేస్తామని అన్నారు. కోశాధికారి కొండే యాదయ్య ముదిరాజ్ మరియు ఈ, కార్యక్రమంలో, గౌరవ అధ్యక్షులు చెట్ల జంగయ్య ముదిరాజ్ గౌరవ సలవదారులు పిట్టల అంజయ్య గుంటి శంకర్, యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్ ముదిరాజ్ కొందుర్గు మండల అధ్యక్షులు సత్యనారాయన, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు కుడుముల బాలరాజ్, విట్యాల రాజు, రెబనముని యాదయ్య , భరత్ కార్తీక్, రాష్ట్ర ముదిరాజ్ సంఘం సభ్యులు శ్రీరాములు మరియు గుడిమల్కాపూర్ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ షాద్ నగర్ ముదిరాజ్ సంఘం సభ్యులను అభినందించారు. పండుగ సాయన్న జయంతిని అధికారికంగా ప్రకటించాలని సంతకాలు సేకరించి రాబోవు తరాలకు ఆదర్శంగా నిలవాలని రాష్ట్రవ్యాప్తంగా ముందుకు తీసుకెళ్తామని ఈ సమావేశంలో అన్నారు. సమావేశంలో పెద్దలు వీరిని అభినందించారు.

# భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా వోబిలిశెట్టి రామకృష్ణ...
- ఐదు సూత్రాల పునాదిపై ప్రజాసేవకు నూతన కమిటీ బాట..






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 4:** మానుకోటలో జరిగిన ప్రత్యేక సమావేశంలో, భారత్ వికాస్ పరిషత్ (బివిపి) మానుకోట శాఖ 2025-26 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఘనంగా ఎన్నుకున్నారు. వోబిలిశెట్టి రామ కృష్ణ అధ్యక్షుడిగా, జై ప్రకాష్ లోయా కార్యదర్శిగా, రేణుకుంట్ల గణేష్ కృష్ణ కోశాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బివిపి ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, నూతన కమిటీకి ప్రమాణం చేయించి ఆశీస్సులు అందించారు. 2024-25 సంవత్సరానికి మానుకోట శాఖ అధ్యక్షుడిగా సేవలందించిన డాక్టర్ కందుల నాగరాజు ప్రస్తుతం బివిపి తెలంగాణ రాష్ట్ర దివ్యాంగ్ సహాయతా కన్వీనర్గా బాధ్యతలు స్వీకరించారు. శివరామకృష్ణ ప్రసంగిస్తూ"భారత్ వికాస్ పరిషత్ ఒక కార్యచరణాత్మక దేశభక్తి సంస్థ. ఇది 'సంపర్క్, సహయోగ, సంస్కార, సేవ, సమర్పణ' అనే ఐదు మూలసూత్రాలపై నడుస్తోంది."సంపర్క్ (సంప్రదింపు) - సమాజంలోని అన్ని వర్గాలను కలుపుతుంది. సహయోగ - సామూహిక సహకారంతో సామాజిక మార్పును సాధిస్తుంది. సంస్కార - యువతలో దేశభక్తి, నైతిక విలువలను నాటుతుంది. సేవ - అవసరమైన వారికి అండగా నిలుస్తుంది. సమర్పణ - స్వప్రయోజనాన్ని త్యజించి సమాజానికి అంకితం అవుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సేవా కన్వీనర్ వివి నాగేందర్, మానుకోట శాఖకు నాంది పలికిన అడ్వకేట్ చలపతిరావు, శాఖ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సభ్యులు విశ్వనాథం, పూనమ్ మాల్పాని, భూపాల్ రెడ్డి, జానకిరామ్, వెంకటేష్, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, గంగాధర్, ఉపాధ్యాయులు రిటైర్డ్ టీచర్ సంక బద్రి నారాయణ, బొడ్ల వెంకటయ్య, నారాయణ, రిటైర్డ్ ఎంఈఓ నరసింహారెడ్డి, సుజాత, లలిత, వాసుదేవు, శ్రీనివాసు, వ్యాపారవేత్తలు బోనగిరి లక్ష్మీనారాయణ, ఓబిలిశెట్టి కోటేశ్వరరావు, షాంలోయ, జంగాల వెంకట్, కర్లపాటి, హరి కొత్త సోమన్న పెనుగొండనళిని, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఖాళీలు భర్తీ

**తొలి అక్షరం/తొండూరు ఆగస్టు 04:-** మండల పరిధిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025-2026 సంవత్సరానికి ఐదవ తరగతిలో 15సీట్లు ఖాళీలు ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలియచేసారు. విద్యార్తినిల ప్రవేశము కొరకు దరఖాస్తులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలియజేయడం జరిగింది. విద్యార్తినిలను చేర్పించవలసిన తల్లి తండ్రుల, మరియు విద్యార్థిని యొక్క ఆధార్ కార్డుల జిరాక్స్. టీ. సిలు తీసుకుని రావాలని వారు తెలియజేశారు.

# సామేపల్లి సుబ్బరాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన ముక్కా వరలక్ష్మి..



**తొలి అక్షరం/ఓబులవారిపల్లి ఆగస్టు 04:-** ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట క్రాస్ రోడ్డు లో నివాసం ఉంటున్న సానేపల్లి సుబ్బరాయుడు 55 అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందడంతో విషయం తెలుసుకొని కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జి ఒక్క రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ఆయన మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మంచికి మానవత్వానికి మారుపేరుగా ఉన్నారని ఆయన మృతి బాధాకరమన్నారు అన్ని విధాల వారి కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకుంటామని ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు మరియు సంజీవపురం రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు కొర్లకుంట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో ఈ నెల 12, 13 తేదీల్లో ఆర్టీసీ కార్మికుల ధర్నా



**తొలి అక్షరం/ఉరవకొండ ఆగస్టు 04:-** ఏపీలోని ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన డీఏ, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సెటిల్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడలో పీవీ రమణారెడ్డి అధ్యక్షతన నేషనల్ మజ్దూరీర్ యూనియన్ కేంద్ర కమిటీ సమావేశం జరిగింది. సంస్థలో పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని, ఆర్టీసీ స్థలాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని తీర్మానించారు. 12, 13 తేదీల్లో రా ష్ట్రవ్యాప్తంగా అన్ని యూనిట్లలో ధర్నా చేయాలని పిలుపు నిచ్చారు.

# తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం: తహశీల్దార్ మునివేలు

**తొలి అక్షరం/బొమ్మనహల్ ఆగస్టు 04:-** మండల కేంద్రంలోని, స్థానిక పి. హెచ్. సి. అంగన్వాడి, ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వార్షికోత్సవంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి, మండల తహశీల్దార్ హాజరై, మాట్లాడుతూ, తల్లి పాలు బిడ్డకు అమృతం లాంటిది అన్నారు, తల్లిపాలు మాత్రమే శిశువుకు అన్ని పోషకాలను అందిస్తాయని, వివిధ రకాల వ్యాధుల నుండి రక్షిస్తాయన్నారు, తల్లిపాలు బిడ్డకు సులువుగా జీర్ణమై, జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుందన్నారు, తల్లిపాలు తల్లి బిడ్డకు, మధ్య బంధాన్ని పెంచుతాయని, మానసిక ఆరోగ్యానికి మెదుడు అభివృద్ధికి సహాయపడే, గుండె జబ్బులు మధుమోహం, వంటి వ్యాధులు ప్రమాదాన్ని తగ్గిస్తాయని, వివరించారు, ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలని, ఆ తర్వాత అదనపు పోషక ఆహారం అందించాలని సూచించారు, ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల కలిగే కష్టనష్టాలను కాలానుగుణంగా, వ్యాధులపై అవగాహన కల్పించాలని, సభందిత శాఖ అధికారులు తెలియజేశారు, మండల విద్యాధికారి మల్లికార్జున, అంగన్వాడీ సిబ్బంది, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు,



# సిపిఐ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ముట్టడి

**● ఓసి క్లబ్‌ను స్వాధీనం చేసుకొని ప్రజా బహుళ ప్రయోజనాలపై నిర్మాణ సముదాయాన్ని నిర్మించాలని సిపిఐ భారీ ర్యాలీ చలో కలెక్టరేట్ ముట్టడి అడ్డుకున్న పోలీసులు స్వల్ప ఉద్రిక్తతలు... ● జిల్లా అడిషనల్ కలెక్టర్ కు సమస్య తీవ్రతను వివరించిన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్.... బి అజయ్ సారధి రెడ్డి.**

**● ప్రైవేట్ వ్యక్తుల చెర నుండి విముక్తి చేయాలి: బి అజయ్ సారధి రెడ్డి.**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 4:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం ప్రైవేట్ వ్యక్తుల చెర నుండి ఓసి క్లబ్ ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతూ స్థానిక ఓసి క్లబ్ నుండి భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించి అనంతరం చలో కలెక్టరేట్ ముట్టడి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు అడ్డుకొని స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ సందర్భంగా సిపిఐ



మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కు సమస్య తీవ్రతను వివరించి అనంతరం మాట్లాడుతూ ఓసి క్లబ్ ను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఓసి క్లబ్ ను స్వాధీనం చేసుకొని ప్రజా బహుళ ప్రయోజనాల నిర్మాణ భవనాల సముదాయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ వ్యక్తుల చెర నుండి ప్రభుత్వం మరియు అధికారులు చొరవచూపి ఓసి క్లబ్ ను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు 2014 నుండి దశలవారీగా క్లబ్ స్వాధీనం చేసుకోవాలని సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని మున్సిపాలిటీలో ప్రజాక్షేత్రంలో క్లబ్ స్వాధీన కోసం ఆందోళన చేశామన్నారు. జిల్లా కలెక్టర్ , స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ ప్రత్యేకంగా చొరవ చూపి స్వాధీనం చేసుకొని కళాక్షేత్రం, ఎడ్యుకేషనల్ హబ్, స్కిన్ డెవలప్మెంట్,



సెంటర్ ఇండోర్ స్టేడియం మున్సిపాలిటీ కాంప్లెక్స్ లాంటి ప్రజా బహుళ ప్రయోజన నిర్మాణ భవనాలను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోకుంటే దశలవారీగా ఆందోళనలు చేస్తామని తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ కు సమస్య తీవ్రతను విన్నపించడం జరిగింది. కార్యక్రమంలో పెరుగు కుమార్, రేశ పల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, తండ సందీప్, వెలుగు శ్రావణ్, నర్ర శ్రావణ్, మేక వీరన్న, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, తోట రాజకుమారి, నాగేల్లి యాకమ్మ, మంద శంకర్,ఆలేటి మహేష్, చిలువేరు వికాస్, గాదం శ్యాంప్రసాద్ యాదవ్, ఎర్రోజు పద్మ, నాంచారి దాసు, దిద్ది నరసయ్య, బొమ్మలాలు,అల్లివేణుగోపాల్ రెడ్డి, మేక వెంకటేష్, కూరాకుల పాల్, తోట రమేష్, మెతుకు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యారేజీల నిర్మాణంలో కెసిఆర్‌దే తుది నిర్ణయం

**● కాళేశ్వరం నివేదికపై అధికారుల కమిటీ అధ్యయనం**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్4:** కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అధికారుల కమిటీ అధ్యయనం చేసింది. దీని సారాంశాన్ని సిద్ధం చేసింది. అందులోని వివరాల ప్రకారం.. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణ నిర్ణయం అప్పటి సీఎం కేసీఆర్‌దేనని నిర్ధారించారు. నిపుణుల కమిటీ– నివేదికను అప్పటి సీఎం కేసీఆర్, నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పక్కకు పెట్టారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదన్నది సహేతుక కారణం కాదు. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం జరగలేదు. వ్యాప్కోస్ నివేదిక, డీపీఆర్ కంటే ముందే బ్యారేజీలకు సిద్ధం అయ్యారు. టెండర్లు, ఓ అండ్ ఎం డిజైన్, నాణ్యతలో లోపాలున్నాయి. బ్యారేజీల నిర్మాణానికి పూర్తి బాధ్యత అప్పటి సీఎం కేసీఆర్‌దే. జవాబుదారీతనం, పాలనాపరమైన విధానాలు పాటించలేదు. పాలనా విధానాలు అనుసరించకుండా హరీశ్‌రావు ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక జవాబుదారీ తనాన్ని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పాటించలేదు. కాళేశ్వరం బోర్డులో అధికారులు ఉన్నా వారికి సంబంధం లేదని ఈటల చెప్పారు. ప్రణాళిక, నిర్మాణం, ఓ అండ్ ఎం, నీటినిల్వ, ఆర్థిక అంశాలకు అప్పటి సీఎందే బాధ్యని అన్నారు. కాళేశ్వరంలో ఆర్థిక అవకతవకలు, నిబంధనల ఉల్లంఘన జరిగింది. ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థతో కుమ్మక్కయ్యారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైంది. బ్యారేజీలు దెబ్బతినడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణం. నిర్మాణ స్థలం మార్పు, అంచనాల సవరింపులో అవకతవకలున్నాయి. డిజైన్ల లోపాలు, నాణ్యత తనిఖీలు లేకపోవడంతో నష్టం జరిగింది. ప్రజాధనం దుర్వినియోగానికి బోర్డు సభ్యులు కూడా బాధ్యులు. కాళేశ్వరం బోర్డులోని అధికారులపై క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద చర్యలు తీసుకోవాలి. మేడిగడ్డ నిర్మాణంపై ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు– ఇవ్వొద్దు. బ్యారేజీ ఏడో బ్లాక్‌ను ఆ సంస్థ పునరుద్ధరించాలి. ఇతర ఆనకట్టల్లో లోపాల సవరణ కూడా చేయాల్సిందే. ఈ వ్యయాన్ని ఎల్ అండ్ టీనే భరించాలని ఈ మేరకు నివేదిక సారాంశాన్ని అధికారుల కమిటీ– వెల్లడించింది.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 4:** గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో , రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మండలం ఓటాయి (రెన్యా తండ) కు చెందిన మాలోత్ సంగీత ఇందిరమ్మ ఇల్లు సర్వే లో తమకు ఇల్లు మంజూరు కాలేదని సర్వే చేయించి తమకు ఇల్లు మంజూరు చేయగలరని కోరారు. నెల్లికుదురు మండలం రావిరాల కు చెందిన గుండె వెంకన్న తను వికాలంగుడనని చార్జింగ్ సైకిల్ ఇప్పించగలరని కోరారు. గార్ల మండలం బాలాజీ తండా లో గల భూమి తనకు పసుపు కుంకుమల కింద ఇతర వ్యక్తుల నుండి కొనుగోలు చేసి ఇచ్చిన భూమిని సాగు చేసుకుంటుండగా కొందరు వ్యక్తులు తమకు తెలియకుండా ఆర్. ఓ. ఎఫ్. ఆర్. పట్టా చేయించుకున్నారని ఇప్పుడు తమను వ్యవసాయం చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని ధరావత్ సుశీల



కోరారు. గార్ల మండలం బుద్దారం తండ గ్రామానికి చెందిన భూక్య రాందాస్ 2020 సం.లో సీతారామ ప్రాజెక్ట్ కింద తమ భూములు కోల్పోయి ఇంతవరకు డబ్బులు రాలేదని, తమ చుట్టు ప్రక్కల రైతులకు అంద రికి డబ్బులు వచ్చాయని తమకు రావాల్సిన డబ్బులను ప్రభుత్వ నుండి ఇప్పించాలని కోరారు. గార్ల మండలం మర్రిగూడానికి చెందిన బానోత్ నవీన్ నాయక్ తమ తండ్రి ఆరోగ్య పరిస్థితి సరిగా లేనపుడు కొందరు వ్యక్తులు తమ తండ్రి పేరున ఉన్న భూమిని అక్రమంగా పట్టా పాసు పుస్తకాన్ని పొందారని అట్టి పాసు పుస్తకాన్ని రద్దు పరచి తమకు న్యాయం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబంధించి (130 )



దరఖాస్తులను సత్వర చర్యలకై సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో జెడ్.పి. సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఎ మదుసూదన రాజు, డి. హెచ్. ఎస్. ఓ మరియన్న, డి.డి.గ్రౌండ్ వాటర్ సురేష్, మత్స్య శాఖ అధికారి వీరన్న, ఇంచార్జి డి. బ్ల్యు. ఒ శిరీష, బి.సి,ఎస్.సి,మైనారిటీ అభివృద్ధి అధికారులు నరసింహస్వామి, శ్రీనివాస రావు పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, పరిశ్రమల అధికారి శ్రీ మన్నారాయణ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల ఎల్.డి.ఎం. రాజేశ్వర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, భూ భారతి జిల్లా కో.ఆర్డినేటర్ సురేష్, పలు మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

# సోషల్ మీడియా జర్నలిస్టులపై సిఎం అసహనం

**● సిఎం వ్యాఖ్యలను తప్పపట్టిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్4:** సోషల్ మీడియా జర్నలిస్టుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తప్పుపట్టారు. సోషల్ మీడియాపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలకు రాజగోపాల్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. సామజిక బాధ్యతతో పనిచేసే వారిని గౌరవించాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను అనవానించడం సబబు కాదని సూచించారు. ఇలాంటి కుటిల పన్నాగాలను తెలంగాణ సమాజం సహించదని హెచ్చరించారు. నిబద్ధతతో పనిచేసే సోషల్ మీడియా జర్నలిస్టులకు తన మద్దతు ఎప్పుడూ ఉంటు–ందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ట్విట్టర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. 'ప్రజల కోసం సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న సోషల్ మీడియాను పాలకులు గౌరవించాలే తప్ప.. అవమానించడం సబబు కాదు. తెలంగాణ సమాజ ఆకాంక్షల మేరకు సోషల్ మీడియా మొదటినుంచి తన శక్తి కొద్దీ పనిచేస్తూనే ఉంది. నిబద్ధతతో పనిచేసే సోషల్ మీడియా జర్నలిస్టులకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. సోషల్ మీడియా జర్నలిస్టులను దూరం పెట్టాలంటూ ప్రధాన మీడియా వారిని ఎగదోయడం ముమ్మాటికీ విభజించి పాలించడమే. ఇలాంటి కుటిల పన్నాగాలను తెలంగాణ సమాజం సహించదు' అని రాజగోపాల్ రెడ్డి ట్వీట్ చేశారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం




**● అర్హతకు మించి వైద్యం చేయరాదు...**

**● ఆర్.ఎం.పి వైద్యుల తో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి... డాక్టర్ రవి రాథోడ్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 4:** సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో డి.ఎస్.పి తిరుపతిరావు, ఐఎంఐ అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ, సి డబ్ల్యూ సి మెంబర్స్, సంబంధిత వైద్య అధికారులు, లతో కలిసి జిల్లాలోని ఆర్ఎంపి లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో లింగ నిర్ధారణ పరీక్షలు, అర్హతకు మించి వైద్యం చేయడం అని తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ సూచనల ప్రకారం మాత్రమే వైద్య సేవలు కొనసాగించాలని ఆయన అన్నారు, కొన్ని కొన్ని సందర్భాలలో క్షేత్రస్థాయిలో ఆర్ఎంపి సెంటర్లను సందర్శించగా అనధికారికంగా వైద్య సేవలు కొనసాగిన దృశ్యాలను గమనించడం జరిగిందన్నారు, అట్టి చర్య ఎట్టి పరిస్థితుల్లో చేయరాదని ఆయన ఆర్ఎంపి వైద్యులను ఆదేశించారు, డిఎస్పి తిరుపతిరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆర్ఎంపి వైద్యుల సేవలు బాధ్యతాయుతంగా నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలి అని చెప్పారు, కరోనా కష్టకాలంలో ప్రజలకు ఎంతో సేవలు అందించారని వారికి గుర్తుకు చేశారు, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, మెంబర్స్ పరికిపండ్ల అశోక్, అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ, సంబంధిత వైద్యుడు ప్రోగ్రాం అధికారులు ఆర్ఎంపి వైద్యులకు తగు సూచనలు చేశారు, ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కె ప్రసాద్, రాజు,సిబ్బంది ఆర్ఎంపి వైద్యుల సంఘం నుండి రవీంద్రాచారి, నజీర్, అధిక సంఖ్యలో ఆర్ఎంపి, పి ఎం పి వైద్యులు పాల్గొన్నారు,



# బోదకాలు నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

**● నూలు పురుగు దినోత్సవం విజయవంతం చేయాలి ● పిసి, పిఎన్డిటిలపై సమీక్ష సమావేశం నిర్వహించిన (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 4:** సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, సంబంధిత సిబ్బందితో కలిసి ఆయన బోదకాలు నివారణ చర్యలు, జాతీయ నులిపురుగు దినోత్సవం పంపిణీ, పిసి, పిఎన్డిటి యాక్ట్ లపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ, బోదకాలు నివారణ కార్యక్రమం పై, ఈనెల 10 నుండి 25 వరకు ప్రత్యేక కార్యచరణ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు, జిల్లాలోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బయ్యారం, గార్ల, ముల్కనూర్, కోమట్ల గూడెం, గంగారం, కొత్తగూడ, మండలను ఎంపిక చేసి ప్రత్యేకంగా జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకోసం, ప్రోగ్రాం అధికారులు, జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, సన్నాహక సమావేశాలు నిర్వహించి రెండు కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు, ప్రత్యేకంగా అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్ లలో కార్యచరణ నిర్వహించాలని ఆ తేదీలలో జరుగుతున్న కార్యక్రమాలను వారి పర్యటనలో ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు, బోదకాలు నివారణ చర్యలు, నూలు పురుగు పంపిణీ కార్యక్రమం తగిన జాగ్రత్తలు వహిస్తూ ప్రభుత్వ సూచించిన ప్రకారం పంపిణీ చేయాలని ఆయన సూచించారు, ముందస్తుగా పంపిణీ చేయు గ్రామాలు, వార్డులలో విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలందరికీ సమాచారం అందించాలని, టామ్ టామ్ నిర్వహించాలని, ప్రత్యేక కళాజాత బృందాలతో విస్తృత ప్రచారం గావించి చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్యశాఖ సిబ్బందిని ఆయన ఆదేశించారు, ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, స్త్రీ సంక్షేమ శాఖ, అన్ని సంబంధిత శాఖలు భాగస్వాములు అవుతూ ఏఎన్ఎం, అంగన్వాడి కార్యకర్త, ఆశ, ఆర్ బి ఎస్ కే సిబ్బంది ద్వారా కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన సూచించారు, జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులలో అక్రమ లింగ నిర్ధారణ, పరీక్షలు స్కానింగ్లు చేయకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, సూచించారు, ప్రభుత్వ సూచనల ప్రకారం ఆసుపత్రుల నిర్వహణ జరపాలని అందుకు క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు, లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్స్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

